REGD. NO. 40A | విడిప్రతి 0-2-0 | 3-8-56 శుక్రవారం

# జమీన్‌రైతు

సంపుటి 28 : మేనేజింగుఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి : సంచిక 31

# సెలక్టు కమిటీలో ఆంధ్ర సరిహద్దుల విషయం రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుడు ప్రస్తావించనేలేదా?

## పార్లమెంటు కాంగ్రెస్‌పార్టీ సమావేశంలో బయటపడిన సత్యం

### సరిహద్దు వివాదాల పరిష్కర్తగా పండిట్ పంత్

(ఢిల్లీనుండి చివరివార్త)

రాష్ట్రాల సరిహద్దు తగాదాల పరిష్కర్తగా మొదట్లో డాక్టర్ రాధాకృష్ణగారిని నియమించుటకు కాంగ్రెస్‌పార్టీ నిర్ణయించింది. కాని దానికి వారు అంగీకరించినట్లులేదు. దానివల్ల వారికి బదులు హోం మంత్రి పండిట్ గోవిందవల్లభపంత్ ఎన్నుకోబడినారని తెలుస్తున్నది.

ఆంధ్రకాంగ్రెస్ అధిపతులు, ముఖ్యంగా అధ్యక్షులు శ్రీ అల్లూరు సత్యనారాయణ రాజుగారు, విశాలాంధ్రవిషయంలో, ఆంధ్ర రాష్ట్రాన్నికున్న సరిహద్దు వివాదాలలో, రాష్ట్రంలోవుండగా ప్రజల అభిమానాన్ని సంపాదించడానికి, తెలుగువారికి తామేదో ఒరగబెడుతున్నట్లు పుత్తె పుత్తె ప్రకటనలు చేయడం తప్పితే, ఢిల్లీలో పెదవికదిపి మాట్లాడిన పాపాన పోయినట్లులేదు.

రాష్ట్రాల పునర్విభజనబిల్లు సెలక్టుకమిటీలో సభ్యుడైన యీ ఆంధ్రనాయకుడు, ఆ కమిటీలో ఆంధ్రరాష్ట్రానికి చెందవలసిన యితర రాష్ట్రాలలోని తెలుగు ప్రాంతాల విషయం ప్రస్తావించనేలేదని ఢిల్లీనుండి మాకందిన నమ్మకమైన ఒకవార్తవల్ల తెలుస్తున్నది. రాజుగారు మౌనంవహించడంవల్లనే సరిహద్దుప్రశ్నలనుగూర్చి సెలక్టు కమిటీ చర్చించనేలేదని, ఆ విషయం తమ నివేదికలో వుదహరించలేదని తెలుస్తున్నది. ఈవిషయం మొన్నఢిల్లీలోజరిగిన పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశంలో బయటబడింది. సెలక్టుకమిటీలో మౌనంవహిం

## నాయకత్వానికి శ్రీ ప్రకాశంపంతులుగారి పేరు?

చారు కాబట్టి తిరుగా ఆ విషయం తిరుగ తోడే ప్రశ్న లేదని కాంగ్రెస్ అగ్రనాయకులు వెలిబుచ్చారట.

దానిమీదట, పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంలో సభ్యులైన ఆచార్య రంగాగారు, సెలక్టుకమిటీలోవుండిన ఒకసభ్యుడు ఎందువల్లనో తన ధర్మాన్ని నిర్వర్తించనంతమాత్రాన, ప్రజలకు అన్యాయం చేయడం తగదనీ, అందువల్ల అన్ని సరిహద్దుతగాదాల పరిష్కారానికి ఒక మధ్యవర్తిని నియమించడం వుచితంగా వుంటుందనివారు సూచించారట. రంగాగారి యీ వాదనను కొందరు సభ్యులు బలపరచినట్లు తెలుస్తున్నది. దీనిమీదట మధ్యవర్తిగా డాక్టర్ రాధాకృష్ణ గారిని నియమించుటకు పార్టీ తాత్కాలికంగా నిర్ణయించినట్లుగూడా తెలుస్తున్నది. ఈమధ్యవర్తి అన్ని రాష్ట్రాలకు సంబంధించిన సరిహద్దుతగాదాలు పరిష్కరించగలరు. అందువల్ల ఆంధ్రరాష్ట్రానికి సంబంధించి ఒరిస్సా, మధ్యప్రదేశ్ లలోని తెలుగుప్రాంతాల విషయం పరిశీలన జరుగగలదన్నమాట.

బళ్ళారికి సంబంధించి న్యాయంజరిగే సూచనలు కనుపించడంలేదు. అనంతపురం జిల్లాలోని మడకసిర సమస్య పరిశీలన జరిగేటట్టుంటే, బళ్ళారిప్రశ్న గూడా ఆలోచనకురావచ్చు. కాని యిది జరిగేపనిగాదు.

ఈ విధంగా రాష్ట్రకాంగ్రెస్‌కు అధ్యక్ష్యం వహించే మన నాయకులు యిక్కడచేసే ప్రకటనలకు, ఢిల్లీలోచేసేపనికి సంబంధంవుండడం లేదు. తమముగా అధికారానికివచ్చేది ఎట్లా అనేది వీరికిముఖ్యంగాని, రాష్ట్రసమస్యలు వీరికేమైతేనేమి? ఆంధ్రప్రజలకొరకు తాము ఢిల్లీలో ఏదో రాత్రింబవళ్లూ నిద్రాహారాలు మాని పనిచేస్తున్నట్లు వీరు చేసే ప్రకటనలు ప్రజలు విశ్వసించలేరు.

ఆంధ్రభావతరంగాలు

★

మా రాజకీయ పరిశీలకుడు

★

విశాలాంధ్ర శాసనసభ కాంగ్రెస్‌పార్టీ నాయకత్వానికి, అంటే ముఖ్యమంత్రిత్వానికి, యీ వారంలో శ్రీ ప్రకాశంపంతులుగారి పేరు వినిపించింది. ఇది ఏవోవదంతులనుబట్టి తెలిసినవార్త గాదు. అతి విశ్వసనీయమైన వర్గంనుండి తెలిసింది.

తమ పేరుతో అయితే బలంలేదని తెలుసుకున్న శ్రీ సంజీవరెడ్డిగారి వర్గం, గతంలో చేసినట్లే, యీదఫాగూడా ప్రకాశంపంతులుగారి పేరును వినియోగించుకొని, వారిని ముందు పెట్టుకొని, అధికారానికి రావడానికి ప్రయత్నిస్తున్నట్లున్నది. ప్రకాశంగారి పెద్దరికాన్ని బట్టి, వారియందుండే గౌరవభావాన్ని బట్టి అధికబలం చేకూరగలదని, నామకార్థం వారిని నాయకులుగా పెట్టి, యిదివరలో కొనసాగించినట్లే, పూర్తిపెత్తనాన్ని తాము వహించవచ్చునని శ్రీ సంజీవరెడ్డిముఠావారి ఆలోచనగా వుంటుందని ఒక శాసనసభ్యుడు నాతో అన్నాడు.

ప్రజాపార్టీ నాయకుడైన ఒక శాసనసభ్యునివద్దకు, పంతులుగారిని నాయకులుగా చేయడంలో ఆ సభ్యుని సహకారాన్ని కోరుతూ, యిటీవల ఒక రాయబారంగూడా నడిచిందట. కాని ఆ సభ్యుడు ససేమిరా అన్నట్లు తెలుస్తున్నది.

పంతులుగారు వయోవృద్ధులని, ముఖ్యమంత్రిత్వంలాంటి బాధ్యతలను నిర్వహించే పటుత్వం వారిలో లేదనే విమర్శవస్తుందనికాబోలు, వారు దేశయాత్రను, విదేశ పర్యటనను తలపెట్టినట్లున్నదనిగూడా ఒకరన్నారు.

ఆమధ్య నెల్లూరులో ప్రకాశం పంతులుగారిని ఒకరు కలుసుకొని, మీరు ఆంధ్రలో అధ్యసించబోయే న్యాయశాస్త్రం ఏమిటి అని ప్రశ్నిస్తే "నాకుతెలిస్తేగదా, మీకుచెప్పను" అన్నారట. దీనినిబట్టి ముఖ్యమంత్రిత్వం నిర్వ

—తరువాయి 9 వ పేజీలో

డర్బీ లాటరీ టికెట్లు

మీ అదృష్టమును ఆహ్వానింపుడు.

మొదటిబహుమతి రు. 7,00000/-

టిక్కెట్టు 1.కి రూ. 14—0—0
ముగింపు తేది 29-9-56.
డ్రా: 25, 26-10-56.
రేసు: 31-10-56.

ది హాస్పిటల్ ట్రస్ట్ 1940 లిమిటెడ్ (ఐర్లండు)వారి గ్రాండ్ నేషనల్, డర్బీ, కేమ్‌బ్రిడ్జిషైయర్ లో మావద్ద టిక్కెట్లుకొని గెలుపొందినవారు

ఓ.లేటి వెంకటకృష్ణయ్య - స్టోన్‌హౌస్ పేట - నెల్లూరు. రూ. 1500/-
సి. కరుణాకరణ్ - సంతపేట - నెల్లూరు. రూ. 1500/-
ఆర్. రామచంద్రయ్య - ట్రంకురోడ్డు- నెల్లూరు. రూ. 22408/-
రాచపూటి మోహనరావు - ఆచారివీధి - నెల్లూరు. రూ. 5000/-
చిన్న సుబ్రహ్మణ్యం - సంతపేట - నెల్లూరు. రూ. 5000/-
మునగాల శేషయ్య - సంతపేట-నెల్లూరు. రూ. 133-12-3.
కె. యస్. ఎ. సుభానసాహేబు - కనుమూరుదర్గా (నెల్లూరు) రు. 4670/-

టిక్కెట్లు కావలసినవారు

కోటా గోవిందరావు అండ్ సన్స్.
(ఏజంట్లు:- ది డర్బీ, ఐరిష్ హాస్పిటల్సు స్వీప్‌స్టేక్ - డబ్లిన్, ఐర్లండు)
సంతపేట — నెల్లూరు.
గ్రామ్స్ :: డర్బీ స్వీప్.

# పాకిస్థాన్‌లోని భారతీయుల దుర్భర జీవితాలు

## ★ ప్రతి క్షణము పోలీస్ నీడతో సంచరించవలసిన శోచనీయ స్థితి ★

### చుక్కలంటుతున్న ధరలు - మితిమీరిన లంచ గొండితనం - వెలుతురు చూడనోచుకోని స్త్రీలు - రాజకీయాలలో రౌడీతనం -

శ్రీ శివదాస్ దేవస్థే పరిపంచయాత్ర చేస్తూ ప్రప్రథమంగా పాకిస్తాన్‌ను సందర్శించి అక్కడిపరిస్థితులను కళ్లకు కట్టినట్లు చిత్రిస్తూ హిందుస్తాన్ పత్రికకు పంపినవ్యాసః ఎంతయు చదువదగియుంది. అందలి ముఖ్య భాగాలను సంక్షిప్తంగా యీదిగువ యిస్తున్నాము-

—సం. జ. రై.

#### అనుమానాస్పద జీవితం

పాకిస్తాన్‌లో ఒక భారతీయునికి, ఒక పాకిస్తాన్ పౌరునకుమధ్య స్నేహపూర్వక సంబంధాలుండడం అనేది అసంభవం. భారతీయులను కలుసుకోవాలని ఆకాంక్షించే పాకిస్తానీయులెందరో వున్నారుకాని, కాని కలుసుకుంటే ప్రభుత్వం ఏంచేస్తుందోనని భయంతో భారతీయులను కలుసుకొనుటకు ఒక్కరూ సాహసించరు. భారతీయులను రహస్య పోలీసుదళం నిత్యంవెంటాడుతునే వుంటుంది. ఈ స్థితి రాజకీయాలదృష్ట్యా జాగ్రత్తగా వుండాల్సిన వ్యక్తులకే పరిమితం గాదు. ప్రజాజీవితంలో ప్రతిక్షణమూ అనుమానాస్పదంగానే గడుస్తాంది. రోడ్డుపైన వెళ్లుచున్నప్పుడు ఎవరినైనా పలకరిస్తే, వెంటనే మప్టీలోవుండే పోలీసు అతని దగ్గరకువెళ్ళి ఏమిచెప్పారని ఆరాతీసుకుంటాడు. విభజనకుపూర్వంగలమైత్రి సద్భావాలు లేనే లేవు.

#### చుక్కలంటుతున్న ధరలు

ఏరకం వస్తువును కొనాలన్నా బ్లాక్ మార్కెటులోతప్ప మరెక్కడా లభించదు. రెట్టింపుధర యివ్వకోవలసిందే. జీవితావసర వస్తువులధరలు ఎట్లానుండిపడి పోతున్నవో యీ క్రింది వస్తువులధరలు స్పష్టంచేస్తాయి. గోల్డ్ ఫ్లేక్, విల్స్, సిజర్ సిగరెట్లు సాధారణంగా దొరకవు. యీసైసిగరెట్లుండే 555 మార్కు సిగరెట్ల డబ్బా ఖరీదు పదిరూపాయలు. మామూలురకం చిన్నసబ్బుబిళ్ళవెల రూపాయి. కప్పుకాఫీ ముప్పావలా. ఒకేఒక అరటిపండు వెల అర్ధరూపాయనుండి పది అణాలుదాకావుంటుంది. సన్నబియ్యం శ్రీమంతులకుతప్ప మామూలు ప్రజలకళ్ళకు కనుపించనే కనుపించవు. మందులన్నీ బ్లాక్ మార్కెట్టులోతప్ప పబ్లిక్‌గా దొరకవు.

ఇక్కడ దుకాణాలన్నీ విదేశీ సరకులతో నిండివుంటాయి. వీటిలో అమెరికా సరకులే ఎక్కువ. అవన్నీ నైలాన్, చాక్‌లెట్, చ్యూయింగ్ గమ్స్‌మాత్రమే. పంచదార, బొగ్గు, టూత్ పేస్టు, మాంసం ఎప్పుడూకరువే. పాకిస్తాన్ ప్రజలజీవితం ప్రియమైంది. ప్రజల జీవిత పరిమాణం రోజురోజుకు పెరిగిపోతున్నది. కాని ప్రజలకి రాబడిమాత్రంలేదు.

#### లంచగొండితనం

పాకిస్తాన్‌లో లంచగొండితనం విపరీతంగా పెరిగిపోయింది. ప్రభుత్వాధికారులు లక్షలకొద్దీ రూపాయల కిమ్మత్తుచేసే పెద్ద భవనాలు కట్టించుకున్నారు. వాటిని విదేశీరాయబారులకు బాడుగలకిచ్చుకుంటున్నారు. ప్రభుత్వంలో ఏపని కావాలన్నా డబ్బుముందివ్వకుండా జరగదు.

#### స్త్రీల దుస్థితి

వీధుల్లో ఆడవాళ్లు మనకెప్పుడూ కనుపించరు. ఒకవేళ కనుపించినా ముసుగులో మునిగిపోయివుంటారు. స్త్రీలను నాలుగు గోడలమధ్య బురఖాల్లో కట్టిపెట్టివేశారు. బహుభార్యావివాహాలు మెండు. ఎనభైయేళ్లు ముసలివారు ముక్కుపచ్చలారని ముగుదల్ని మళ్లీపెళ్లి చేసుకొంటున్నారుకూడా.



భారత ప్రధాని పండిట్ నెహ్రూ లండన్‌కు పోయేముందు సిరియా దర్శించి ఆ రాజకీయ నాయకులతో చర్చలు జరిపారు. సిరియా అధ్యక్షుడు, ఆయన కుమార్తె, ఆదేశ ప్రధానితో యిందార గిస్తున్న పండిట్జీని యీ చిత్రంలో చూడవచ్చు.

#### రాజకీయరంగం

పాకిస్తాన్ రాజకీయరంగం చేపలబజారుగా వుంది. అక్కడి శాసనసభల్లో ఒకరిముక్కు యింకొకరులాగడం, చెప్పులు విసరడం, గుద్దడం, తన్నడం, గలాటాచేయడం పరిపాటి అయిపోయింది. అంతరంగిక రాజకీయాలు చాల అసహ్యంగా తయారైనాయి. అక్కడి నాయకులంతా ఒకరినుండి మరొకరు నాయకత్వాన్ని ఎలాగు లాక్కోవడమా అని కుస్తీపట్లు పట్టడంలో మునిగిపోయివున్నారు. ఈ కుస్తీపట్లుకూడా ఎదో నాయకుల అంతస్థులో మర్యాదగా జరిగితేబాగుండేది. కాని మామూలుగా రోడ్డుపైన రౌడీలు దెబ్బలాడుకునేంత అసహ్యంగా తయారైనవి పాకిస్తాన్ రాజకీయాలు. "అల్లా" పేరుచెప్పి ఎంతటి పైశాచిక పనికయినా తయారవుతున్నారు నాయకులు.

#### భారత వ్యతిరేకప్రచారం

అంతర్జాతీయ రంగములో భారతదేశం

—కొరవ 8 వ పేజీలో

## —ఈవారంలో—
# మన దేశం

★ పార్లమెంటులో బొంబయిపై ప్రధానిజేసిన ప్రకటన మహారాష్ట్రులకు అనుకూలమైనట్టిది. వారు ప్రభుత్వనిర్ణయానికి తలవొగ్గడం సమంజసం.

★ కేవలం సాంకేతికవిషయ పరిశీలనకైతేతప్ప విదేశాలకురాయబారవర్గాలను పంపడం తగ్గించాల.

★ ప్రభుత్వోద్యోగాలకువెగబడడంతగ్గాలంటే మన యువకులకు యితరత్రా ఆకర్షణీయమైన వృత్తులను కల్పించాలె.

★ సీతారాముల చిత్రములను తగుల బెట్టాలనే ద్రావిడకజగ ఉద్యమం దైవభక్తులకు సహించరానిది. సాంఘిక విద్రోహ చర్యగూడా.

* * *

#### రాష్ట్రాల పునర్నిర్మాణం

లోక్‌సభలో వారంరోజులుగా రాష్ట్రాల పునర్నిర్మాణంబిల్లుపై తీవ్రచర్చలు జరుగుతున్నాయి. అందులో బొంబయినగరసమస్యే చర్చలకాలాన్నంతటినీ ఆక్రమించడం గమనార్హమైనవిషయం. ఈ విషయమై ఉద్రేకపూరితమైన వుపన్యాసాలుసాగడం విచారకరం. తన రాజీనామానుగురించి శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ జేసిన ప్రకటన పార్లమెంటుచర్చకు పదును పెట్టింది. బొంబయి విషయంలో ప్రధాని నెహ్రూగారి నిర్ణయాన్ని దేశ్‌ముఖ్ అంటగట్టడం ఘోరమైనవిషయం. బొంబయి విషయంలో ప్రధాని లోక్‌సభలో జేసిన ప్రకటనలో దేశ్‌ముఖ్‌కు సరైన సమాధానంగా వున్నది. బొంబయి మహారాష్ట్రులకే చెందుతుందని, కాగా ఆసమస్య ప్రస్తుత వుద్రేక సమయంలో పరిష్కరించడం సముచితంకాదని ప్రధాని వాదన సమర్థనీయమైనది. కేవలం బెదరింపులతో, గలభాలేవి

—కొరవ 8 వ పేజీలో




Sole Agents for Andhra State:- M/s Vijaya Agencies,
P. B. No. 109, VIJAYAWADA-1.

వెంకటేశ్వర టాకీస్ - నెల్లూరు

CHARLES DICKENS

**A Tale of Two Cities**

రెండు మహానగరాలు

సరళాదేవి హత్య

హంస ప్రచురణలు — విజయవాడ-2

సినిమా పుస్తకములు

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

S. C. No. 118 of 1956.

కావలి డి॥ ము॥ కోర్టులో

Nellore O.S. 89 of 51 E.P. 125 of 56.

# నెల్లూరు వర్తమానములు

విమర్శకుడు

## జన్నవాడ-జవాబు

## విడవలూరువారి కోపం

## ఆధికారవర్గం

## గూడూరుయువతి ఆత్మహత్య

## కరెన్సీనోట్ల మోసం

## శ్రీ కస్తూరిదేవి పారిశ్రామిక విద్యాలయం

శ్రీ రాజా సుబ్బరామయ్యగారి అనువ వీరువాదానం

## సవరణ

## కస్తూరిదేవి విద్యాలయము

(శ్రీ చతుర్వేదుల రామచంద్రయ్య ధర్మం)

—తిక్కవరపు రామిరెడ్డి

సబ్ కలెక్టరుగారి సలహాపై

# గూడూరు గ్రామోద్యోగుల రాజీనామాలు ఉపసంహరణ

## వర్తకుల హర్తాళ్

"అక్కడ గండం, పిల్లకు గండం అంతేగాని మంత్రిగారికేమిగండం"

## సన్మానాలు—సభలు

## రాజకీయబాధితుల రాయబారం

## బజారు ధరలు

| | | |
|---|---|---|
| | ,, | 280-0-0 |
| | ,, | 250-0-0 |
| | ,, | 380-0-0 |
| | ,, | 330-0-0 |
| | 60 | 39.10.6 |
| | 1.4 | 3-0-0 |
| | ,, | 2-8-0 |
| చింతపండు | ,, | 0.13.6 |
| బెల్లం | ,, | 0-10-0 |
| | ,, | 2-2-0 |

## కనుపూరు కాలువ

(4 పేజీ తరువ)

## కనుపూరు కాలువ

## కావలికాలువ

## సూయజ్ కాలువ

= పెండ్లింండ్లకు =

లక్ష్మీ స్టోర్సు

చిన్నబజారు — నెల్లూరు

జమ్మి వారి 'లివర్ క్యూర్'

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్సు,

బ్రాంచీలు: 132/1,

